# నేడు (సోమవారం) కాళోజీ కళాక్షేత్రంలో ‘అరైవ్ అలైవ్’ కార్యక్రమం ప్రారంభం

### పాల్గొననున్న పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, కలెక్టర్లు ప్రజాప్రతినిధులు

**హనుమకొండ, ఏప్రిల్ 13, 2026 రన్ న్యూస్** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన “ప్రజా పాలన-- ప్రగతి ప్రణాళిక” 99 రోజుల కార్యాచరణలో భాగంగా రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు “అరైవ్ అలైవ్” కార్యక్రమం సోమవారం ప్రారంభం కానుంది. హనుమకొండ బాలసముద్రంలోని కాళోజీ కళాక్షేత్రంలో నిర్వహించనున్న ఈ కార్యక్రమాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, హనుమకొండ మరియు వరంగల్ జిల్లాల కలెక్టర్లు చాహత్ బాజ్ పాయ్, డాక్టర్ సత్య శారద, ప్రజాప్రతినిధులు ముఖ్య అతిధులు గా పాల్గొంటారు. ఈ కార్యక్రమానికి సంబంధించి ఏర్పాట్లను డిసిపి సెంట్రల్ జోన్ ధార కవిత, హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, అడిషనల్ డీసీపీ ప్రభాకర్ రావు, ఏసీపీలు నరసింహారావు, సత్యనారాయణ తదితర అధికారులు ఆదివారం ఏర్పాట్లను ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. కాళోజీ కళాక్షేత్రంలో నిర్వహిస్తున్న ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి, కార్యక్రమం సజావుగా జరిగేలా చర్యలు తీసుకున్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ ప్రధాన లక్ష్యంగా ఈ “అరైవ్అలైవ్” కార్యక్రమాన్ని ఏప్రిల్ 13 నుంచి 18వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని వివిధ వర్గాల ప్రజలతో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం ద్వారా రోడ్డు భద్రతపై ప్రజల్లో చైతన్యం పెంపొందించి, ప్రమాదాలను తగ్గించడం లక్ష్యంగా అధికారులు తెలిపారు. సోమవారం



ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమంలో సర్పంచులు, వార్డు సభ్యులు, కార్పొరేటర్లు, ప్రైవేట్ బస్సుల డ్రైవర్లు, ఆటో డ్రైవర్లు, విద్యార్థులు మరియు ఇతర వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

# విషపు కోరల్లో మామిడి పండ్లు!

**నిషేధిత రసాయనాలతో పండ్ల రారాజుపై మాఫియా పంజా**

**అధిక లాభాల కోసం ప్రజారోగ్యాన్ని పణంగా పెడుతున్న వ్యాపారులు..**

**నిషేధిత కార్బైడ్, అధిక ఇథిలిన్‌తో రాత్రికి రాత్రే మామిడి పండ్ల పక్వం**

వేసవి వచ్చిందంటే చాలు.. నోరూరించే మామిడి పండ్ల కోసం చిన్నా పెద్దా తేడా లేకుండా ఎదురుచూస్తుంటారు. ప్రకృతి ప్రసాదించిన ఈ మధురమైన ఫలం ఇప్పుడు రసాయనాల కోరల్లో చిక్కుకుంది. పండు రంగు చూసి మురిసిపోతే.. లోపల దాగి ఉన్న విషం ప్రాణాల మీదకు తెస్తోంది. నిషేధిత కార్బైడ్ దందా యథేచ్ఛగా సాగుతుండగా, సురక్షితం అని చెప్పే ఇథిలిన్ వాడకంలోనూ అక్రమాలు అలుముకుంటున్నాయి. అధికారుల పర్యవేక్షణ లోపం సామాన్యుడి పాలిట శాపంగా మారుతోంది.

నిషేధిత ‘కార్బైడ్’.. మృత్యువుకు షార్ట్‌కట్ !

మామిడి సహజంగా పండటానికి 10 నుండి 12 రోజుల సమయం పడుతుంది. కానీ, మార్కెట్ డిమాండ్‌ను క్యాష్ చేసుకునేందుకు వ్యాపారులు కాల్షియం కార్బైడ్ అనే ప్రమాదకర రసాయనాన్ని ఆశ్రయిస్తున్నారు.

మోసం ఇలా : పచ్చి కాయల మధ్య కార్బైడ్ పొట్లాలు ఉంచితే, అది విడుదల చేసే ఎసిటిలిన్ గ్యాస్ ద్వారా కేవలం 24 గంటల్లోనే కాయ పసుపు రంగులోకి మారుతుంది.

గుర్తించడం ఎలా? : బయట చూడటానికి ఆకర్షణీయమైన పసుపు రంగులో ఉన్నా, లోపల మాత్రం గుజ్జు పచ్చిగా, పుల్లగా ఉంటుంది. సహజమైన సువాసన అసలే ఉండదు.

ఆరోగ్యానికి ముప్పు : కార్బైడ్ వినియోగం వల్ల తలనొప్పి, వాంతులు, అలసట నుంచి మొదలై.. దీర్ఘకాలంలో జ్ఞాపకశక్తి తగ్గడం, నాడీ వ్యవస్థ దెబ్బతినడం మరియు క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులకు దారితీస్తుంది.

**ఇథిలిన్ ముసుగులో మరో దోపిడీ!**

కార్బైడ్ నిషేధం నేపథ్యంలో ప్రభుత్వం ‘ఇథిలిన్ రైపెనింగ్ చాంబర్ల’ను ప్రోత్సహించింది. కానీ ఇక్కడే అసలు కథ మారుతోంది.



చాంబర్లలో నిర్ణీత ఉష్ణోగ్రత

ఉష్ణోగ్రత: 18--24ీజ

తేమ: 90--95%

ఇథిలిన్ మోతాదు: 100 పి పి యం పాటించాలి.



కానీ నిర్వహణ ఖర్చు తగ్గించుకోవడానికి వ్యాపారులు నాణ్యత లేని కెమికల్స్ వాడటం, అతి తక్కువ సమయంలో పండించేందుకు మోతాదుకు మించి గ్యాస్ నింపడం వంటి అక్రమాలకు పాల్పడుతున్నారు. ఫలితంగా ‘సురక్షితం’ అనుకున్న పండు కూడా విషతుల్యమవుతోంది.

**లాభాలే పరమావధి.. నిబంధనలు బేఖాతరు !**

ప్రభుత్వం సూచించిన శాస్త్రీయ పద్ధతులు ఉన్నప్పటికీ అమలు ఎందుకు కావడం లేదంటే సమాధానం ఒక్కటే.. అతి తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభం పొందాలనే ఆశ .

ఎథిఫోన్ స్ప్రే: నీటిలో కలిపి పండ్లపై చల్లడం ద్వారా త్వరగా పండుతాయి. అయితే మోతాదు దాటితే ఇది కూడా ప్రమాదకరమే.

**సహజ పద్ధతులు:** గడ్డి, వేపాకులు, పేపర్లలో ఉంచి పండించడం సురక్షితం. కానీ దీనికి సమయం పట్టడం, పండ్లు దెబ్బతినే అవకాశం ఉండటంతో వ్యాపారులు వీటిని పట్టించుకోవడం లేదు.

**అధికారుల నిర్లక్ష్యం.. ఎవరికి లాభం?**

పండ్ల మార్కెట్లలో టాస్క్‌ఫోర్స్ తనిఖీలు కేవలం మొక్కుబడి వ్యవహారంగా మారాయన్న విమర్శలు వస్తున్నాయి. నిషేధిత కార్బైడ్ యథేచ్ఛగా మార్కెట్లోకి ఎలా వస్తోంది? రైపెనింగ్ చాంబర్లలో నిబంధనలు పాటిస్తున్నారా లేదా అని చూసే నాథుడెవరు? కేవలం నమూనాలు సేకరించి చేతులు దులుపుకోవడం వల్ల ప్రజారోగ్యం గాలిలో దీపంగా మారుతోంది.

**వినియోగదారులకు సూచనలు : వీటిని గమనించండి!**

రంగు : పండు మొత్తం ఒకే రంగులో అంటే ముదురు పసుపు మెరిసిపోతుంటే అది కార్బైడ్ అయ్యే అవకాశం ఉంది.

సహజంగా పండిన పండు అక్కడక్కడా ఆకుపచ్చ ఛాయలతో ఉంటుంది.

స్పర్శ : బయట మెత్తగా ఉండి, నొక్కినప్పుడు లోపల గట్టిగా ఉంటే అది కృత్రిమంగా పండించినట్టే.

రుచి: పండు తిన్నప్పుడు నోరు కాలినట్లు అనిపించినా, వింత రుచి వచ్చినా అది ప్రమాదకరం.

ముందు జాగ్రత్త అవసరం : పండ్లను తినే ముందు కనీసం 15-20 నిమిషాల పాటు ఉప్పు నీటిలో నానబెట్టి, బాగా కడిగి వాడుకోవడం ఉత్తమం.

మామిడి పండు మన సంస్కృతిలో, వేసవి జ్ఞాపకాల్లో ఒక భాగం. కాసుల వేటలో పడి ఆ మధుర ఫలాన్ని ‘విష గుళిక’గా మార్చడం క్షమించరాని నేరం. ప్రభుత్వం ఇప్పటికైనా కఠిన చర్యలు చేపట్టి, మార్కెట్లలో నిరంతర నిఘా ఉంచాలి. లేకపోతే రేపటి తరం ప్రకృతి ఇచ్చే తియ్యందనానికి బదులు, రసాయనాల రోగాలనే రుచి చూడాల్సి వస్తుంది!

**జి. అజయ్ కుమార్**
**వ్యవసాయ నిపుణులు**

## చింతలపూడి రాజశేఖర్‌ను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



**రన్ న్యూస్ ప్రతినిధి --- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా । ఏప్రిల్ 12** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలం కార్పొరేషన్ 22వ డివిజన్ పరిధిలో సుజాతనగర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చింతలపూడి రాజశేఖర్‌ను కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించారు. ఇటీవల కంటి ఆపరేషన్ జరిగిన విషయం తెలుసుకున్న నాయకులు ఆయన స్వగృహానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు ఆళ్ల మురళి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చీకటి కార్తీక్, 21వ డివిజన్ మరియు 22వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు సాదుల నరసింహారావు, ప్రైవేటు వైద్యుడు మావిడాల సాంబశివరావు, జక్కుల పాల్గుణ యాదవ్, ఆర్య వైశ్య ప్రతినిధి చిట్లూరి సుధీర్ కుమార్, ఉబ్బనపల్లి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ ఫలితాల్లో అవని కాలేజీ ప్రభంజనం

**హనుమకొండ, ఏప్రిల్ 12 రన్ న్యూస్** స్థాపించిన మొదటి సంవత్సరంలోనే అవని కళాశాల విధ్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులను సాదించినట్లు చైర్మన్ జక్కుల శ్యామ్ ప్రసాద్ తెలిపారు. ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్ ఫలితాల్లో ఎంపీసీ విభాగంలో బి .ధర్మతేజ 468, డి .ధనుష్ 468, ఆర్. వరుణ్,కె కార్తీక్ 467,ఎమ్ చందన,బి. సాత్విక్,కె. రాంచరణ్, ఎం. శ్రీనాద్




466, 20 మంది విధ్యార్థులు 460 మార్కుల పైన సాదించారు. బైపీసీ విభాగంలో టీ .గణేష్436 ,జి .వివేక,జి . శివాని 435,10 మంది విధ్యార్థులు 430 మార్కుల పైన సాదించారు. సీఇసి విభాగంలో ఏ.రామ్ చరణ్482,పి.హిమబిందు 479, 10 మంది విధ్యార్థులు 470 మార్కుల పైన సాదించారు. నిర్దిష్టమైన ప్రణాళిక, విద్యార్థుల కృషి, తల్లిదండ్రుల ప్రోత్సాహం, అధ్యాపకుల సమిష్టి కృషి వల్లే రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాదించినట్లు సెక్రెటరీ కరెస్పాండెంట్ రాము తెలిపారు. ఈ కార్యక్రమంలో షైన్ పబ్లిక్ స్కూల్ చైర్మన్ జక్కుల శ్రీనివాస్, డైరెక్టర్లు తోట రఘు, అంబారగొండ. సంతోష్, జె.దయాకర్, జె.యాకాంతం, మ్.రాజ్ కుమార్,జి .రాజు, అధ్యాపకులు పాల్గొని విద్యార్థులను శాలువాలతో సత్కరించి అభినందించారు.

## కష్టపడి కాదు ఇష్టపడి చదవండి

**భవిష్యత్ కు బంగారు బాటలు వేసుకోండి**

**విశ్రాంత ప్రదానోపాద్యాయులు తాతారావు**



**చర్ల, ఏప్రిల్ 12 (రన్ న్యూస్) :** విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని విశ్రాంత ప్రదానోపాద్యాయులు, బిఆర్ఎస్ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు ఉద్బోదించారు. తాతారావు - విజయగౌరి దంపతుల కుమారుడు దొడ్డి హరిసాయి - సింధు దంపతుల కుమార్తె అన్విత జన్మదినం సందర్భంగా చర్లలోని వనవాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యార్థి నిలయంకు బియ్యం, విద్యార్దులకు భోజనం, స్వీట్స్, పండ్లను ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా విద్యార్థి నిలయ కమిటీ సహ కోశాదికారి వేములపల్లి ప్రవీణ్ బాబు అద్యక్షతన జరిగిన సమావేశంలో తాతారావు విద్యార్దులను ఉద్దేసించి ప్రసంగించారు. చిన్ననాటి నుండే చదువులపై ఇష్టం పెంచుకోవాలని సూచించారు. చదువులపై శ్రద్దకనపరిచి క్రమం తప్పకుండా పాఠశాలకు వెల్లి తరగతి గదిలో ఉపాద్యాయులు బోదించే పాఠాలను ఆలకించాలని విజ్ఞప్తి చేసారు. బాల్యం దశ నుండే క్రమశిక్షణ అలవరుచుకొని చదువులపై దృష్టి సారించాలని కోరారు. ప్రతి విద్యార్ధి భవిష్యత్ లో తాము ఏమి కావాలనుకుంటున్నారో లక్ష్యంను నిర్దేసించుకొని ముందుకు సాగితే తప్పక విజయం సాదిస్తారని వివరించారు. ఇక్కడి విద్యార్థుల క్రమశిక్షణ తమను ఎంతగానో ఆకట్టుకుందని తెలిపారు. మారుమూల గ్రామాల నుండి వచ్చి చదువులతో పాటు భారతీయ సంస్కృతి సంప్రదాయాలపై పట్టు సాదించడం అబినందనీయమని అన్నారు. చిన్ననాటి నుండే చదువులతో పాటు జాతీయ భావాలు, దేశభక్తి కలిగిన విద్యార్దులను తీర్చిదిద్దుతున్న వనవాసీ కళ్యాణ పరిషత్ కృషి అమోఘమని ప్రశంసించారు. దాతల నమ్మకానికి అనుగుణంగా ఉన్నత చదువులు చదివి జీవితంలో రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పూజారిగూడెం ప్రాదమిక పాఠశాల ప్రదానోపాద్యాయులు చిట్టిపోతుల వేణుగోపాల్, దొడ్డి విజయగౌరి, కొమరం భీం విద్యార్ధి నిలయ ఉపాద్యక్షులు గోగికార్ రాంలక్ష్మణ్, వనవాసీ జిల్లా సహ సంఘటనా కార్యదర్శి గొంది శోభన్‌బాబు, నిలయ ప్రముఖ్ గొంది ప్రసన్నకుమారి, నిలయ కమిటీ సభ్యులు లవన్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో తనుస్య, లాస్యలహరి అగ్రస్థానాలు



**చర్ల, ఏప్రిల్ 12 (రన్ న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న బిట్రగుంట సోదరీమణులు తమ అద్భుత ప్రతిభతో అందరి దృష్టిని ఆకర్షిస్తున్నారు. మండలానికి చెందిన బిట్రగుంట క్రాంతి కుమార్, ఝాన్సీ దంపతుల కుమార్తెలైన తనుస్య, లాస్యలహరి చదువులో రాణిస్తూ అగ్రస్థానాలు సాధిస్తున్నారు. పెద్ద కుమార్తె తనుస్య ఇంటర్ ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో 986/1000 మార్కులు సాధించి కళాశాల స్థాయిలో ద్వితీయ స్థానాన్ని దక్కించుకుంది. గత ఏడాది ఇంటర్ ప్రథమ సంవత్సరంలో కాలేజ్ టాపర్‌గా నిలిచిన ఆమె, అదే పట్టుదలను కొనసాగిస్తూ మరోసారి ప్రతిభ చాటింది. ఇదే సమయంలో చిన్న కుమార్తె లాస్యలహరి కూడా రికార్డు స్థాయి మార్కులతో ముందుకు దూసుకుపోతోంది. పదవ తరగతిలో 564/600 మార్కులు సాధించి చర్ల మండల టాపర్‌గా నిలిచిన ఆమె, ప్రస్తుతం ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో 465/470 మార్కులతో కళాశాల ప్రథమ స్థానాన్ని సాధించింది. ప్రభుత్వ కళాశాలలో నాణ్యమైన విద్యను పొందుతూ అక్కాచెల్లెళ్లిద్దరూ ఒకరిని మించి ఒకరు రాణించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తమ కుమార్తెల విజయంపై తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తుండగా, పలువురు ప్రముఖులు ఈ సోదరీమణులను అభినందిస్తున్నారు.

## పార్టీ కోసం కష్టపడిన పార్టీ కార్యకర్తలకు కష్ట సుఖాలలో భాగస్వామిని అవుతా

**రాయచోటి పట్టణం టిడిపి కార్యాలయం నందు మంత్రి రాంప్రసాద్ రెడ్డి నియోజకవర్గ క్లస్టర్లు,యూనిట్,బూత్ మెంబర్లతోఆత్మీయసమావేశం.**



**రన్ న్యూస్ రాయచోటి/అన్నమయ్య జిల్లా ప్రతినిధి**

కుమ్ములాటలు వద్దు..కలిసి కట్టుగా పని చెయ్యండి.మన ప్రభుత్వంలో చేస్తున్న అభివృద్ధిని గడప గడపకు తీసుకెళ్లేందుకు పార్టీ శ్రేణులు కృషిచేయాలి.పార్టీలో ఉండే వారే ఒక్కరి పై ఒక్కరి పిర్యాదులు కాకుండా అభివృద్ధి పై దృష్టి పెట్టాలి.గత ప్రభుత్వం పై వ్యతిరేకం.మనం అధికారంలోకి రావాలని ప్రజలు ఆకాక్షించారు. నేను టీడీపీలో ఎమ్మెల్యేగా గెలుపొంది మంత్రి అయ్యాను. ప్రతి టీడీపీ కార్యకర్త,నాయకుడు చిత్తశుద్ధితో పని చెయ్యండి. అంతర్గత విబేధాలు వద్దు.ఒక సారి అధికారం కోల్పోతే ఎలాంటి కష్టనష్టాలు పడతామన్నది ఆత్మపరిశీలన చేసుకొని పని చెయ్యండి.వైసీపీ వాళ్లకు విమర్శించే,ప్రశ్నించే ధైర్యం లేదు..మన పార్టీలో ఉన్నవారే మనకు శత్రువులుగా తయారవుతున్నారు.మీ వ్యక్తిగత విషయాల ఏమైనా ఉంటే నా దృష్టికి తీసుకురండి. పరిష్కరించడానికి కృషి చేస్తాను. స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రతి ఒక్కరు సిద్ధం కావాలి.నేనైనా , మీరైనా పార్టీ సిద్ధాంతాలను, ప్రతిష్ఠను పెంపొందించేలా పని చెయ్యాలి..కష్ట కాలంలో పార్టీ కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికి కూడా అన్యాయం జరగకుండా న్యాయం చేసే బాధ్యత నాదేనని భరోసానిచ్చారుఏపీరవాణా,యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ..రాయచోటి పట్టణం ఎస్ ఎన్ కాలని టిడిపి కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, క్లస్టర్లు,బూతు మెంబర్లు తో ఆత్మీయసమావేశంనిర్వహించారు.ఈ సందర్భంగావారుమాట్లాడుతూ మన ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి రాబోవు రోజుల్లో పార్టీ బలోపేతానికికృషిచేయాలన్నారు.అదే విధంగా గత ప్రభుత్వంలో జరిగిన తప్పులను మన ప్రభుత్వంలో జరుగుతున్న మంచిని కూడా ప్రజలకు వివరించాలన్నారు.మనల్ని వైసీపీ నేతలు విమర్శించడం, ప్రశ్నించడం వంటి ధైర్యం చేయలేదు.కానీ మన పార్టీలో ఉన్నవారే కొంత మంది విమర్శించడం పని పెట్టుకోవడం దురదృష్టకరమన్నారు.మన పార్టీ నేతలే ఒకరి పై ఒకరు విమర్శించుకోవడం,పిర్యాదులు చేయడం మానుకోవాలి హితవు పలికారు.మీ సమస్యలను నా దృష్టికి తెస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. కొంతమంది పోద్బలంతోనే వైసీపీ నేతలను పార్టీలోకి ఆహ్వానిస్తున్నామె తప్ప నాకు ఎటువంటి వ్యక్తిగతంగా పార్టీలోకి ఆహ్వానించాల్సిన అవసరం లేదని అన్నారు..నేతల మధ్య వ్యక్తిగత విమర్శలు మానుకొని మన అభివృద్ధి సంక్షేమం పైన దృష్టి పెట్టాలని నేతలకు దిశా నిర్దేశం చేశారు. కోట్లాది రూపాయలతో రాయచోటి నియోజకవర్గంలో దేవాలయ నిర్మాణాలైతేనేమి రోడ్లు అయితేనేమి డ్రైనేజీ నైట్ ఇతర మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు ఆయన వివరించారు. మనం చేసే అభివృద్ధిని ప్రతి ఒక్కరికి తెలియజేయడం మన హక్కు అని అన్నారు. ఎవరికి భయపడాల్సిన అవసరం లేదని భయాందోళన పడాల్సిన అవసరం లేదు ధైర్యంగా ప్రజల్లోకి వెళ్లాలని ఆయన సూచించారు. ఇంకా కొంతమంది పని గట్టుకొని మన దగ్గరే ఉంటూ మనకే హాని కలిగిస్తున్నారని అటువంటి వారికి త్వరలోనే తగిన బుద్ధి చెప్పే రోజులు వస్తాయనిహెచ్చరించారు. ఇప్పటికైనా టిడిపి కుటుంబ సభ్యులంతా కలిసి మెలిసి పని చేస్తూ రాబోవు స్థానిక సంస్థల్లో గెలిపే ధ్యేయంగా పనిచేయాలని ఆయన పేర్కొన్నారు.

## సామజిక అధ్యయన వేదిక.




**రన్ న్యూస్ :వరంగల్. ప్రతినిధి. నల్ల. మహేష్.** వరంగల్ నగరంలోని, ఎల్. బి నగర్ లో ఉన్నటువంటి, స్కాలర్ హై స్కూల్ లో, సామజిక అధ్యయన వేదిక తెలంగాణ అధ్యర్యంలో, డా "కొణతల కృష్ణ అధ్యక్షణ జరిగింది. ఇట్టి సామజిక చైతన్య వేదిక కు ముఖ్య అతిధిగా శ్రీ యూనివర్సిటీ, ప్రొఫైసర్, కూరపాటి వెంకటనారాయణ, రావడం జరిగింది. వారు మాట్లాడుతూ, సమాజంలో నేడు జరుగుచున్న రాజకీయ పరిస్థితులు,భారత రాజ్యాంగానికి, వతిరేఖంగా,ఎవరి ప్రభుత్వం ఉంటే, వారికీ అనుకూలంగా, రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నారు.రాజ్యాంగంలో, బి. సి లకు,ఎలాంటి సామజిక హక్కులను కల్పించలేదు. బంగ్లాదేశ్ లోని, రోహింగ్యల మాదిరిగా,మన బి. సి ల పరిస్థితి ఉందన్నారు. అందుకే ఎస్. టీ. ఎస్. సి. బి. సి. ల వేదికను తయారు చేయాలన్నారు.దీనికి విశిష్ట అతిధిగా,సామజిక అధ్యయనం వేదిక రాష్ట్ర అధ్యక్షులు,సి. హెచ్. నర్సయ్య,మురళి మనోహర్, మాట్లాడుతూ,బి. సి. లంతా ఏకం కాకుంటే,గతంలో, గాంధీ, నెహ్రు లు మోసం చేసినట్టే చేస్తారన్నారు.బి. సి. లంతా ఏకతాటి మీద ఉద్యమం చేసి బి. సి. రాజ్యాధికారం, తేవాలాన్నారు.ఈ కార్యాక్రమంలో, మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు, తీగల,జీవన్ రెడ్డి,పొలిటికల్ సైన్స్ ప్రొఫైసెర్,కొంగ, విరస్వామి,దళిత రత్న,టీ. ఎన్. స్వామి,సామజిక కార్యాకర్తలు, కుషం, సదానందం మడిపెల్లి నాగరాజు, ఆడెపు, రమేష్, పాల్గొని విజయం చేశారు.

## అమీనాబాద్ మోడల్ జూనియర్ కాలేజీలో ఇంటర్లో మంచి ఫలితాలను సాధించిన విద్యార్థిని విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక బృందం.

**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఏప్రిల్ 12.** వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం అమీనాబాద్ మోడల్ జూనియర్ కాలేజీ నుండి ఈ సంవత్సరం ఇంటర్మీడియట్ పరీక్షలు రాసి మంచి ఫలితాలను సాధించిన విద్యార్థినీ విద్యార్థులను ప్రిన్సిపల్ చిట్ట జ్యోతి మరియు అధ్యాపక బృందం విద్యార్థినీ విద్యార్థులకు శుభాకాంక్షలు మరియు ఆశీస్సులు అందజేయడం జరిగింది. ఈ సంవత్సరం విడుదలైన ఇంటర్ ఫలితాల్లో



ఎంపీసీ మొదటి సంవత్సరంలో
1. మెండే వినయ్. 458/470
2. భూక్య నవీన్. 455/470
3. మన్నెం ప్రవంతి. 437/470

బైపిసి మొదటి సంవత్సరంలో
1. సోమ లక్ష్మీ గణేష్. 422/440
2. లింగాల సాత్విక్. 329/440
3. బండి అఖిల. 292/440

ఎంపీసీ సెకండ్ ఇయర్ లో
1.గంధం హాసిని 971/1000
2. మహమ్మద్ ఫరూక్లీ ఖాదీర్ 918/1000
3. దేవులపల్లి రంజిత్ 845/1000

బైపిసి సెకండ్ ఇయర్ నుండి
1. యుద్ధమారి అంజని 934/1000
2. లక్క అంజలి 876/1000
3. కూసా అనూష. 873/1000

సి ఈ సి సెకండ్ ఇయర్ నుండి
1.జన్ను పూజిత 806/1000.
2వాంకుడోత్ శ్రీవిద్య 636/1000
3.బి వైష్ణవి.577/1000

మార్కులు సాధించడం జరిగింది. వీరికి అభినందనలు తెలియజేస్తూ ఇంకా పై తరగతులలో ఇంకా మంచి ప్రతిభను కనబరిచి ఉన్నతమైన స్థితికి చేరుకోవాలని వాళ్ళ తల్లిదండ్రులకు వాళ్ళ గ్రామానికి మంచి పేరును తీసుకురావాలని ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయ బృందం అందరూ విద్యార్థిని విద్యార్థులను అభినందించడం జరిగింది.

## వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చకిలం ఉపేందర్ ను,సన్మానించిన, వరంగల్ తూర్పు తెలంగాణ ఉద్యమ నాయకులు.



**రన్ న్యూస్ :వరంగల్. ప్రతినిధి. నల్ల. మహేష్.** హనుమకొండలోని వరంగల్ జిల్లా కోర్టు యందు అడ్వకేట్ బార్ అసోసియేషన్ ఎన్నికలు నిర్వహించ బడినవి. ఆ ఎన్నికల్లో శ్రీ గోవిందరాజుల గుట్ట వాస్తవ్యులు ప్రముఖ సీనియర్ న్యాయవాది చకిలం ఉపేందర్ వరంగల్ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా, భారీ మెజారిటీతో గెలవడం జరిగినది. బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా చకిలం ఉపేందర్ ను తెలంగాణ ఉద్యమ నాయకుడు కొడారి రవి , తెలంగాణ ఉద్యమ నాయకుడు రాం పెల్లి శ్రీనివాసాచారి , మాజీ బార్ అసోసియేషన్ ఈసీ నెంబర్ అనుమాండ్ల రాజ్ కుమార్ , కొడారి సాయి తదితరులు ఘనంగా సన్మానించడం జరిగినది .స్థానికులు పెద్ద ఎత్తున విచ్చేసి సన్మాన మహోత్సవంలో పాల్గొనడం జరిగినది .

## ఇంటర్మీడియట్ ఫలితాలలో వైబ్రంట్ జూనియర్ కాలేజి ప్రభంజనం.




**రన్ న్యూస్ :వరంగల్. ప్రతినిధి. నల్ల. మహేష్.** ఇంటర్మీడియట్ ఫలితాలలో వైబ్రంట్ జూనియర్ కాలేజి విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని వైబ్రంట్ జూనియర్ కాలేజి చైర్మన్ సిరంగి శ్రీనివాస్, డైరెక్టర్ సిహెచ్ రాజేందర్రెడ్డి, సంయుక్తంగా తెలియజేశారు. ఈ సందర్భంగా జూనియర్ కాలేజి డైరెక్టర్ సిహెచ్ రాజేందర్రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ పేద విద్యార్థుల కోసం కోటా రాజస్థాన్ వారి వైబ్రంట్ అకాడమిని వరంగల్లో స్థాపించడం,జరిగిందని తెలియజేస్తూ ఆదివారము రోజున తెలంగాణ రాష్ట్రం విడుదల చేసిన మార్చి-2026 ఇంటర్మీడియట్ ఫలితాలలో వైబ్రంట్ జూనియర్ కాలేజి విద్యార్థులు అత్యధికంగా ప్రథమ ఫలితాలు సాధించారని, ఇలాంటి,ఫలితాలు మొదటి బ్యాచ్లోనే సాధించడం చాలా సంతోషంగా ఉందని వారు పేర్కొన్నారు.వైబ్రంట్ అకాడమి మొదటి నుండి జేఇఇ మేయిన్స్, అడ్వాన్స్, నీట్ మరియు ఇంటర్మీడియట్ లలో,అత్యుత్తమమైనటువంటి,శిక్షణను వరంగల్లో అందించడం జరుగుతుందని, వారు తెలియజేశారు. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థులను సైతం చక్కటి అకాడమిక్ ప్రోగ్రామింగ్ మరియు ప్రణాళికల ద్వారా అద్భుతమైన,అణిముత్యాలుగా తయారుచేసి రాష్ట్ర స్థాయిలోనే అత్యధికమైన ప్రథమ ఫలితాలు ఇంటర్మీడియటో సాధించడం జరిగిందని తెలిపారు. తదనంతరం ఎమ్.పి.సి. మొదటి సంవత్సరం లో అల్లపురం రిషీకీర్తణ్ -2638101464 (468/470) మాలోతు వెన్నెల - 2638103728 (468/470)
కంచర్ల పౌర్ణమి - 2638104410 (468/470), బై.పి.సి. లో గుగులోతు అరుందతి - 2638107141
(437/440) బానోతు అక్షయ - 2638107463 (437 440) పెరుక,యోగిత-2638107433
(436/440) వీరితో పాటుగా మొదటి సంవత్సరం ఎమ్.పి.సి.లో 48 మంది విద్యార్థులు 460/470 మార్కులకు
పైగా, బై.పి.సి.లో 17 మంది విద్యార్థులు 430/440 మార్కులకు పైగా సాధించారు మరియు రెండవ
సంవత్సరం ఎమ్.పి.సి. లో కందికొండ రంజితక్కుమార్-2638204794 (993/1000) పోషాల శ్రీమహర్ష
-2638204171 (992/1000) ముసుకు సోనుప్రియ-2638206204 (991/1000) గోనే జాహ్నవి
2638204800 (991/1000) మరియు బై.పి.సి.లో అజ్మీర హర్షిత - 2638205749 (982/1000)
కునుసోతు సాయి-2638204731 (981/1000) వీరితో పాటుగా రెండవ సంవత్సరంలో 14 మంది,విద్యార్థులు 98/1000 పైగా సాధించిన విద్యార్థులను అభినందించారు.అనుభవజ్ఞులైన అధ్యాపకులతో నిరంతర పర్యవేక్షణ, యోగా మరియు మోటివేషన్ మామూలు విద్యార్థులను కూడా మెరికలు తిరిగిన విద్యార్థులుగా తీర్చి దిద్దడం జరుగుతుందని, ప్రతి విద్యార్థిపైన వ్యక్తిగతమైన శ్రద్ధ తీసుకోవడం వలనే ఈ ఫలితాలు సాధించారని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైబ్రంట్ అకాడమి ప్రిన్సిపాల్ టి. శేషుకుమార్,అడ్మినిస్ట్రేషన్ హెడ్ జి. రఘుపతి,కోఆర్డినేటర్ రామ్ గుమ్మడి, అధ్యాపక బృందం బోధనేతర,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మేఘణ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మెగా హెల్త్ క్యాంపు.




**రన్ న్యూస్ :వరంగల్. ప్రతినిధి. నల్ల. మహేష్.** మేఘణ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మెగా హెల్త్ క్యాంపుని నేడు నిర్వహించడం జరిగింది.గుండె నిపుణులు డాక్టర్ భగీరథ్ , డాక్టర్ మేఘణ మాట్లాడుతూ నగరం లోని గోపాలపుర్ లో ఉన్న మన హాస్పిటల్, అందుబాటులో ఉండడం,నగరం లోని , గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు కూడ మంచి అవకాశం అని అన్నారు. ప్రతి రోగికి వైద్యం అందిస్తూ , నిరంతరం సేవ లందిస్తూ , అనేక కుటుంబాలకు ఆరోగ్యాన్నో,కాపాడుతున్నమని, ముఖ్యంగా కోవిడ్ వంటి సంక్షోభకాలంలో వారు చూపిన దైర్యం , సేవా భావం చరిత్రలో చిరస్మరణీయం గా నిలిచిపోతుందని తెలిపారు.ఫ్యాబ్రు స్కాన్ ,ఇ సి జి , లిపిడ్ ప్రొఫైల్ , బ్లడ్ షుగర్ , టు డీ పరీక్ష కంటి అద్దాల పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు.200 మందికి పైగా ఉచిత పరీక్షలు నిర్వహించమన్నారు .ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమం నాయకులు కొడారి రవి , తెలంగాణ ఉద్యమం నాయకులు రాం పెల్లి శ్రీ నివాసా చారి ,, డాక్టర్ మేఘణ ను పలువురు సన్మానించడం జరిగింది.మేఘన మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ స్టాఫ్ ను పలువురు అభినందించారు . ప్రజలు, పలువురు ప్రముఖులు హాజరయ్యారు.

## బూర్గంపహడ్ ఎమ్మార్వో కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం ఎంతో ఘనంగా జరిగింది.



**బూర్గంపాడు ఏప్రిల్ 12 రన్నింగ్ న్యూస్ ప్రతినిధి.** ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఘనస్వాగతం పలికిన సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షులు మరియు సారపాక మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ కిషోర్ శివరామ్ నాయక్ ఎంఎల్ఏ కి సాదరంగా ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా కిషోర్ శివరామ్ నాయక్ ఎంఎల్ఏ ని శాలువాతో కప్పి ఆత్మీయంగా సత్కరించారు. లబ్ధిదారులకు ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సాయం నిరుపేద కుటుంబాల్లో వెలుగులు నింపుతుందని నాయకులు ఈ సందర్భంగా కొనియాడారు. సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడంలో ప్రజా ప్రతినిధుల పాత్ర కీలకమని వారు పేర్కొన్నారు. ఎంఎల్ఏ చేతుల మీదుగా చెక్కులను అందుకున్న లబ్ధిదారులు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దుగ్గెంరెడ్డి కృష్ణారెడ్డి పాటు నూతనంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులు, నాయకులు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## నంద్యాలలో ఘనంగా పిఏవి గ్రూప్ కార్యాలయ ప్రారంభోత్సవం

**కార్యాలయాన్ని ప్రారంభించిన రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్ పబ్బతి వేణుగోపాల్ కు శుభాకాంక్షల వెల్లువ.**



**రన్ న్యూస్ నంద్యాల జిల్లా ప్రతినిధి**

నంద్యాల పట్టణంలోని బాలాజీ కాంప్లెక్స్లో నూతనంగా ఏర్పాటు చేసిన పిఏవి గ్రూప్ కార్యాలయం ఆదివారంవైభవంగాప్రారంభమైందిఈ కార్యక్రమానికి రాష్ట్ర న్యాయ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, విత్తనాభివృద్ధి సంస్థమాజీ ఛైర్మన్ ఏవీసుబ్బారెడ్డి, తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ముఖ్య అతిథిలుగా హాజరై, రిబ్బన్ కత్తిరించి కార్యాలయాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ పిఏవి గ్రూప్ చైర్మన్ పబ్బతి వేణుగోపాల్ వ్యాపార రంగంలో మరిన్ని శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. సంస్థ అభివృద్ధి చెందడం ద్వారా స్థానిక యువతకు మరిన్ని ఉపాధి అవకాశాలు లభిస్తాయని, నంద్యాల ప్రాంత ఆర్థికాభివృద్ధిలో ఇలాంటి సంస్థలు కీలక పాత్ర పోషించాలని ఆయనపేర్కొన్నారు.పిఏవి గ్రూప్ చైర్మన్ పబ్బతి వేణుగోపాల్ మాట్లాడుతూ మా నూతన కార్యాలయ ప్రారంభోత్సవానికి విచ్చేసి, మమ్మల్ని ఆశీర్వదించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్ , ఏవీసుబ్బారెడ్డి, ఎన్ఎండి ఫిరోజ్ ,ఇతర ప్రముఖులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు . నంద్యాల ప్రాంతంలో వ్యాపార విస్తరణతో పాటు, స్థానిక నిరుద్యోగులకు చేతనైనంత స్థాయిలో ఉపాధి అవకాశాలు కల్పించడమే మా పిఏవి గ్రూప్ ప్రధాన లక్ష్యం అన్నారు . రాబోయే రోజుల్లో సంస్థను మరింత పటిష్టం చేసి, ప్రజలకు నాణ్యమైన సేవలు అందిస్తామని తెలిపారుఈ కార్యక్రమంలో నంద్యాల ఆర్డీవో విశ్వనాథ్, నంద్యాల మున్సిపల్ కమిషనర్ శేషన్న మరియు టిడిపి నాయకులు, నంద్యాల పట్టణ ప్రముఖులు పాల్గొని పబ్బతి వేణు కి శుభాకాంక్షలు తెలియజేశారు

## శ్రీ అభయ ఆంజనేయ స్వామివారి దేవాలయ నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమం విజయవంతం



**రన్ న్యూస్ ప్రతినిధి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా । 11-04-2026** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలం గొల్లగూడెం (యాదవ్ నగర్) గ్రామంలో నూతనంగా నిర్మించనున్న శ్రీ అభయ ఆంజనేయ స్వామివారి దేవాలయానికి ఈరోజు శుభ ముహూర్తంలో శంకుస్థాపన (భూమి పూజ) కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఉదయం నిర్ణయించిన ముహూర్తాన ఉత్తరాషాడ నక్షత్ర యుక్త మిధున లగ్నంలో పూజలు నిర్వహించి దేవాలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. పూజారి జనార్ధన్ శ్రీనివాసరావు పండితులు పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా చక్కగా నిర్వహించారు. శంకుస్థాపన కార్యక్రమంలో ఐదు జంటలు కూర్చొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేయగా, ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన పెద్దలు కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. అతిథులకు సాలువాలు వేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దంపతులు చింతలపూడి సాయికుమార్ శ్రావణి మరియు, సిపిఐ జిల్లా అధ్యక్షులు సాబీర్ పాషా, డాక్టర్ రాఘవరావు, సిపిఐ మండల కార్యదర్శి కుమారి హనుమంతరావు, సిపిఎం మండల కార్యదర్శి వీర రమేష్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతం కావడంలో గొల్లగూడెం గ్రామస్థులు కీలక పాత్ర పోషించి అన్ని ఏర్పాట్లు చక్కగా నిర్వహించి వచ్చిన అతిథులను ఆతిథ్యంతో ఆదరించారు. ఈ కార్యక్రమం ఎంతో ఘనంగా జరగడం పట్ల గ్రామ ప్రజల్లో మంచి స్పందన వ్యక్తమైంది.

## నూతన దేవాలయానికి బోరు మంజూరు చేసిన ఎమ్మెల్యే కూనమునేని సాంబశివరావు

**గ్రామ ప్రజల్లో ఆనందం వెల్లివిరిసింది**



**రన్ న్యూస్ ప్రతినిధి --- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా । 11-04-2026** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలం గొల్లగూడెం (యాదవ్ నగర్) గ్రామంలో నూతనంగా నిర్మించబోయే శ్రీ అభయ ఆంజనేయ స్వామివారి దేవాలయానికి తాగునీటి సౌకర్యం కోసం ఎమ్మెల్యే కూనమునేని సాంబశివరావు బోరు మంజూరు చేశారు. దేవాలయ నిర్మాణ పనులు సజావుగా కొనసాగేందుకు నీటి సమస్య తలెత్తకుండా ఉండాలని భావించి ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. ఈ నిర్ణయం వెలువడగానే గ్రామ ప్రజల్లో ఆనందం వెల్లివిరిసింది. దేవాలయ నిర్మాణానికి ఇది ఎంతో ఉపయోగపడుతుందని, భక్తులకు కూడా భవిష్యత్తులో మంచి సౌకర్యాలు లభిస్తాయని గ్రామస్థులు పేర్కొన్నారు. ప్రత్యేకంగా గుడి నిర్మాణంలో నీటి అవసరం ఎక్కువగా ఉండటంతో బోరు మంజూరు చేయడం పట్ల గ్రామ ప్రజలు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. గొల్లగూడెం గ్రామస్థులు ఈ సహాయాన్ని హర్షిస్తూ దేవాలయ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసేందుకు తమవంతు కృషి చేస్తామని తెలిపారు.